




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 316 | ఆదివారం 29 డిశంబర్ 2024 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 316 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 29 SUNDAY DECEMBER 2024 PAGES : 8 Rs :2-00


### వైద్య ఆరోగ్య శాఖలో కీలక ప్రతిపాదనలకు ...

# సీఎం చంద్రబాబు ఆమోదం

**వైద్య ఆరోగ్య శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**190 కొత్త 108 వాహనాల కొనుగోలుకు పచ్చజెండా**


**104 అంబులెన్స్ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా చర్యలు**



అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు నేడు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖలో పలు కీలక ప్రతిపాదనలకు ఆయన ఆమోదం తెలిపారు. 190 కొత్త 108 వాహనాల కొనుగోలుకు పచ్చజెండా ఊపారు. ఇందుకు రూ.60 కోట్ల వ్యయం కానుంది. 108 డ్రైవర్లకు జీతంతో పాటు అదనంగా రూ.4 వేలు ఇచ్చే విధానాన్ని మళ్లీ తీసుకురావాలని సీఎం నిర్ణయించారు. పేదలు ఆసుపత్రుల్లో చనిపోతే వారి మృతదేహాలను తరలించే మహాప్రస్థానం వాహనాల సంఖ్యను మరింత పెంచేందుకు ఆమోదం తెలిపారు. ఇక, ఎన్టీఆర్ బీమా విధానంలో రాష్ట్రాన్ని రెండు యూనిట్లుగా విభజించే పథకం అమలు చేయాలన్న ప్రతిపాదనకు చంద్రబాబు ఆమోదం తెలిపారు. ప్రస్తుతానికి ట్రస్టు విధానంలో ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అయితే ఈ కార్యక్రమాన్ని బీమా విధానంగా మలిచేందుకు ఉన్న అవకాశాలపై నేటి సమీక్షలో చర్చించారు. గ్రామాల్లో వైద్య సేవలు అందించేందుకు 104 అంబులెన్స్ ల వ్యవస్థను మళ్లీ బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఈ అంబులెన్స్ ల్లో ల్యాబ్ టెక్నీషియన్ ను నియమించి, పలు రకాల వైద్య పరీక్షలు చేసే సౌకర్యాన్ని మళ్లీ కల్పించాలన్న ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించినట్టు తెలుస్తోంది. అదే సమయంలో... 108, 104, ఎన్టీఆర్ బీమా పథకం సేవలను ఒకే కాల్ సెంటర్ ద్వారా నిర్వహించాలన్న ప్రతిపాదన కూడా కార్యరూపం దాల్చనుంది. ఈ ప్రతిపాదనపై సీఎం చంద్రబాబు నేటి సమీక్షలో అధికారులతో చర్చించారు. ఇక, ప్రివెంటివ్ హెల్త్ కేర్ పై శ్రద్ధ చూపించాలని, 104 వాహనాల ద్వారా రక్త పరీక్షలు, ఇతర సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించే విధానాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వమే ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి హెల్త్ కార్డులు ఇచ్చే విధానం తీసుకువస్తే మంచి ఫలితాలు ఉంటాయని సీఎం అభిప్రాయపడ్డారు. వైద్య రంగంలో ఏఐ సాంకేతికత సేవలు ఉపయోగించుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, అనారోగ్యంతో బాధపడే ప్రతి ఒక్కరూ ఆసుపత్రికి రావాల్సిన అవసరం లేకుండా, టెక్నాలజీ ద్వారా వైద్య సాయం పొందే విధానం రావాలని చంద్రబాబు ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు.


# ముగిసిన మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు...

**పాడె మోసిన రాహుల్ గాంధీ**




న్యూఢిల్లీ : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ముగిశాయి. ఢిల్లీలోని నిగంబోధ్ ఘాట్ లో సైనిక లాంఛనాలతో అంత్యక్రియలను పూర్తి చేశారు. సిక్కు సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలను నిర్వహించారు. మన్మోహన్ సింగ్ పాడెను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మోశారు. అంత్యక్రియలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్ దీప్ ధన్కడ్, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా, ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, త్రివిధ దళాల అధిపతులు హాజరయ్యారు. పలువురు విదేశీ ప్రముఖులు కూడా అంత్యక్రియల్లో పాల్గొన్నారు. వీరిలో భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ వాంగ్ చుక్ కూడా ఉన్నారు.92 ఏళ్ల మన్మోహన్ సింగ్ మొన్న రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. పదేళ్ల పాటు ప్రధానిగా దేశానికి సేవలందించిన మన్మోహన్... ఆర్బీఐ గవర్నర్ గా, పీవీ నరసింహారావు హయాంలో కేంద్ర ఆర్థిక మంత్రిగా బాధ్యతలను నిర్వహించారు.

# తెలుగువారందరికీ గర్వకారణం: సీఎం చంద్రబాబు




అమరావతి: విజయవాడలో జరుగుతున్న ప్రపంచ తెలుగు రచయితల మహాసభలపై సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. విజయవాడలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు నిర్వహించుకోవడం తెలుగువారందరికీ గర్వకారణం అని అన్నారు. ఈ సందర్భంగా మాతృభాషను భవిష్యత్ తరాలకు పదిలంగా అందించాలని పిలుపునిచ్చారు. ఆ లక్ష్యంగా నిర్వహిస్తోన్న ఈ మహాసభలు జరిగే ప్రాంగణానికి, అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును పెట్టడం అనేది ఆ మహానుభావుడు తెలుగు జాతి కోసం చేసిన అద్వితీయ త్యాగాన్ని ప్రతి ఒక్కరికీ గుర్తు చేస్తోందని పేర్కొన్నారు. అలాగే ప్రధాన వేదికకు తెలుగు భాషాభివృద్ధి కోసం గణనీయ కృషి చేసిన రామోజీరావు పేరు పెట్టడం కూడా అభినందనీయం అన్నారు.ఇక ఈ మహాసభలకు విచ్చేసిన అతిథులకు, పాల్గొంటున్న తెలుగు భాషాభిమానులు అందరికీ ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ మహాసభలు విజయవంతం అవ్వాలని కోరుకుంటూ... నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

### డిజిటల్ అరెస్ట్ అనేదే లేదు...

# అలాంటి వాటిని ఎవరూ నమ్మవద్దు

**ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు**




అమరావతి: ఇటీవల కాలంలో ఎక్కువగా వినిపిస్తున్న మాట... డిజిటల్ అరెస్ట్. డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ నేరగాళ్లు పలువురు వ్యక్తులను బెదిరించి కోట్లు కొల్లగొడుతున్న ఘటనలు ఎక్కువవుతున్నాయి. ఈ పరిణామాలపై ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు స్పందించారు. చట్టంలో డిజిటల్ అరెస్ట్ అనేదే లేదని, అలాంటి బెదిరింపులను ఎవరూ నమ్మవద్దని స్పష్టం చేశారు. గత కొంతకాలంగా సైబర్ నేరాల సంఖ్య విపరీతంగా పెరుగుతోందని అన్నారు. ఈ ఏడాది సైబర్ క్రైమ్ కు సంబంధించి 916 కేసులు నమోదు చేశామని డీజీపీ వెల్లడించారు. 2024లో సైబర్ నేరాల ద్వారా మోసగాళ్లు రూ.1,229 కోట్లు తస్కరించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో అభ్యంతకర పోస్టులు పెట్టడంపై ఇప్పటిదాకా 572 కేసులు నమోదు చేశామని, ఆయా కేసుల్లో నిందితులపై రౌడీ షీట్ తరహాలో సైబర్ షీట్ తెరుస్తామని చెప్పారు. మార్చి 31 నాటికి కమాండ్ కంట్రోల్ కార్యాలయంతో 1 లక్ష సీసీ కెమెరాలను అనుసంధానం చేస్తామని చెప్పారు. ఇప్పటికే 25 వేల సీసీ కెమెరాలను వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం తీసుకువచ్చిన 'ఈగల్' వ్యవస్థ గంజాయి, డ్రగ్స్ కేసుల్లో ప్రజల్లోకి బలంగా వెళుతోందని అన్నారు. గంజాయి కాకుండా ఇతర పంటలు సాగు చేయాలని గిరిజనులకు చెబుతున్నామని డీజీపీ వెల్లడించారు. ఇక, దేశంలో తొలిసారిగా ఏపీలోనే 'స్మార్ట్ పోలీస్ ఏఐ'ని ఉపయోగిస్తున్నామని తెలిపారు. ఏలూరు జిల్లా పోలీసులు 'స్మార్ట్ పోలీస్ ఏఐ'ని ప్రారంభించారని వివరించారు. నేరాల నమోదు నుంచి కేసు విచారణ వరకు 'స్మార్ట్ పోలీస్ ఏఐ' సాంకేతికత సాయం తీసుకుంటున్నట్టు వెల్లడించారు. విజయవాడలో ట్రాఫిక్, ప్రజా రద్దీ నియంత్రణకు ఏఐ సాంకేతికత ఓ అస్త్రంలా ఉపయోగపడుతుందని తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భద్రతా వలయంలోకి నకిలీ ఐపీఎస్ చొరబడడం పట్ల విచారణ జరుపుతున్నామని డీజీపీ ద్వారకా తిరుమలరావు వెల్లడించారు. భూ కబ్జాలు, ఇసుక అక్రమ తవ్వకాలు, రేషన్ బియ్యం అక్రమ రవాణాపై పీడీ యాక్ట్ కేసులు పెడతామని స్పష్టం చేశారు.

# నా సహనాన్ని పరీక్షించవద్దు: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- ✦ గాలివీడు ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించిన పవన్
- ✦ సిబ్బందికి ధైర్యం చెప్పిన డిప్యూటీ సీఎం: వైసీపీ నేతలకు స్పష్టమైన వార్నింగ్
- ✦ అవసరమైతే కడపలోనే తిష్టవేసి మిమ్మల్ని సరిచేస్తా అంటూ ఫైర్

అమరావతి: అన్నమయ్య జిల్లా గాలివీడు గ్రామంలో నిన్న ఎంపీడీవో జవహర్ బాబుపై వైసీపీ నేత సుదర్శన్ రెడ్డి దాడి చేసి తీవ్రంగా గాయపర్చడం తెలిసిందే. జవహర్ బాబు ప్రస్తుతం కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇవాళ కడప వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రిమ్స్ లో ఎంపీడీవో జవహర్ బాబును పరామర్శించారు. అనంతరం ఆయన గాలివీడు గ్రామానికి చేరుకున్నారు. దాడి జరిగిన ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించారు. ఎంపీడీవో జవహర్ బాబుపై వైసీపీ నేత సుదర్శన్ రెడ్డి దాడి చేయడానికి దారితీసిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ సిబ్బందితో మాట్లాడుతూ, ప్రభుత్వం అండగా ఉంటుందని, ధైర్యంగా పనిచేసుకోవాలని సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, వైసీపీ నేతలకు స్పష్టమైన హెచ్చరికలు చేశారు. ఎవరైనా సరే ఏ ఒక్క ప్రభుత్వ అధికారిపై జులుం చేసినా, ఇష్టంవచ్చినట్టు మాట్లాడినా మా సమాధానం కరాఖండీగా ఉంటుంది అని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నాను కాబట్టి పద్ధతిగా, ఎంతో జాగ్రత్తగా మాట్లాడుతున్నాను.... నా సహనాన్ని పరీక్షించవద్దు అని పేర్కొన్నారు. ఒకవైపు రాయలసీమ యువత ఉపాధి లేక ఇతర రాష్ట్రాలకు పోతుంటే, మరోవైపు మీరు దాడుల సంస్కృతి



కొనసాగిస్తారా? అని పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇవాళ మేం అధికారులకు ధైర్యం ఇవ్వడానికి వచ్చాం. ఇక నుంచి వైసీపీ వాళ్లు ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడకపోయినా, సామాజిక మాధ్యమాల్లో ఇష్టం వచ్చినట్టు పిచ్చి కూతలు కూసినా, ఇలా ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి దాడులకు పాల్పడినా పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి. జగన్... ధర్నాలు అని కల్లబొల్లి కబుర్లు చెప్పడం కాదు... మీ నాయకులను నిగ్రహంతో ఉండమని చెప్పు. సుదర్శన్ రెడ్డి మనుషులకు చెబుతున్నా... మీరు మళ్లీ ఇలాంటి పిచ్చి వేషాలు వేస్తే నేను కడపలో తిష్ట వేస్తాను. అవసరమైతే నా క్యాంప్ ఆఫీసును కడపలోనే ఏర్పాటు చేసుకుని, మిమ్మల్ని సరిచేసేంతవరకు ఇక్కడ్నించి కదలను. రాయలసీమ ఏ ఒక్కరి జాగీరు కాదు... ఏ ఒక్కరి కోట కాదు. మీ ఇష్టానుసారం వచ్చి గవర్నమెంటు ఆఫీసుల్లో దాడులు చేస్తాం, నోటికొచ్చినట్టు మాట్లాడతాం అంటూ చూస్తూ ఊరుకునేది లేదు. అన్ని పరిస్థితులకు రాటుదేలి ఇక్కడవరకు వచ్చాం. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు అధికారం ఉంది కదా అని అడ్డగోలుగా వ్యవహరించడం లేదు. మేం చాలా సంయమనంతో ఉన్నాం... మా సహనాన్ని పరీక్షించవద్దు. గత ఐదేళ్లలో మీరేం చేసినా చెల్లిందేమో కానీ, ఇంకా మీరు ఆధిపత్య ధోరణితో వ్యవహరించాలనుకుంటే ఇక నడవదు. ఎంపీడీవో జవహర్ బాబుపై దాడి చేసిన 15 మందిని పట్టుకెళ్లి బొక్కలో పెట్టేంతవరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఏ ఒక్కరినీ ఉపేక్షించేది లేదు" అంటూ పవన్ గట్టిగా వార్నింగ్ ఇచ్చారు..



# నేను ఎక్కడికీ పారిపోలేదు: పేర్ని నాని

అమరావతి: తాను పారిపోయానని తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. 15వ తేదీ నుంచి మూడు రోజుల పాటు మచిలీపట్నంలోనే ఉన్నానని... తన లాయర్ల సూచన మేరకే మీడియా ముందుకు రాలేదని చెప్పారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తమ గోడౌన్ లో బియ్యం బస్తాలు తగ్గాయని చెపితే... దానికి నగదు చెల్లించామని... అయినా కక్ష కట్టి తమపై కేసులు నమోదు చేశారని దుయ్యబట్టారు. ఏదీ తేలక ముందే తనను దొంగ అంటున్నారని చెప్పారు. పోలీసు విచారణ కంటే సోషల్ మీడియాలో రచ్చ ఎక్కువయిందని అసహనం వ్యక్తం చేశారు. జనవరి 2వ తేదీలోగా తనను, తన కుమారుడిని అరెస్ట్ చేయాలనే ప్లాన్ లో ఉన్నారని పేర్ని నాని చెప్పారు. ఈ నెల 30వ తేదీన బెయిల్ పిటిషన్ పై తీర్పు ఉన్నందున అన్ని విషయాల గురించి మాట్లాడలేకపోతున్నానని తెలిపారు. తమ అధినేత జగన్ కంటే ఎక్కువగా తనను టార్గెట్ చేస్తున్నారని చెప్పారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# విద్యుత్ ఛార్జీలు తొమ్మిది సార్లు పెంచారు.అభివృద్ధి లేకుండా చేశారు: వేగుళ్ళ



మండపేటరాయల్ జర్నలిజం: జగన్ వైఫల్యలే రాష్ట్ర ప్రజలకు శాపం గా పరిగణించయని మండపేట ఎమ్మెల్యే రాష్ట్ర అంచనాల కమిటీ వేగుళ్ళ జోగేశ్వరరావు విమర్శించారు. టిడిపి కార్యలయం లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు తొమ్మిది సార్లు పెంచిన ఘనుడు జగన్ అని దుయ్యబట్టారు. అమరావతి, పోలవరం లను నిర్లక్ష్యం చేశారని పేర్కొన్నారు.రాష్ట్రఅభివృద్ధి లేకుండా చేశారన్నారు. మూడు రాజధానులు అని చెప్పి మూడు రూపాయలు కూడా ఖర్చు చేయలేదని ఎద్దేవా చేశారు.జగన్ హయం లో విద్యుత్ చార్జీలు పెంచి తమ వైఫల్యాల పై తామే నిరసన లు తెలపడం హాస్యాస్పదం గా వుందని పేర్కొన్నారు.ఇప్పుడు ఆందోళన పేరిట డ్రామాలు ఆడుతున్నారని దుయ్యబట్టారు.నియోజకవర్గం లో ఇసక, గ్రావెల్, మద్యం దోపిడీ కి ఆద్యుడు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అని ఆరోపించారు. తోటపార్టీ ఫిరాయింపుల దిట్టాన్నారు. ఎన్నికల అనంతరం టిడిపి, జనసేనా లో చేరేందుకు తోట త్రిమూర్తులు ప్రయత్నించారని ఆయా పార్టీలు చేర్చుకోమని చెప్పారని పేర్కొన్నారు.ఇపుడు బిజెపి లో చేరేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో తాను ఐదేళ్ల పాటు వైసిపి లోనే ఉంటానని ప్రకటించాలని తోట కు సవాల్ చేశానని గుర్తు చేశారు. ఏ పార్టీ లో స్థిరం గా వుండలేరని విమర్శించారు. అది ఆయనకు ఆయన వున్న పార్టీ పై విశ్వసమని ఎద్దేవా చేశారు. వైసిపి నాయకులు సిగ్గు అనేది వదిలేశారని విమర్శించారు.2014 -19 లో ఒక్కసారి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదన్నారు. 2019 లో ఎన్నికల్లో చంద్రబాబు విద్యుత్ చార్జీలు పెంచనని, అవసరమైతే తగ్గిస్తామని చెప్పారన్నారు. ఒకసారి చూడాలి అని ప్రజలు జగన్ కు అపుడు అధికారం ఇచ్చారన్నారు. దీంతో రాష్ట్రం ఐదేళ్ళు అధోగతి పాలు అయిందన్నారు. 151 సీట్లు ఇచ్చిన పార్టీ కి 11 సీట్లు కు పరిమితం చేశారన్నారు.2019 నుండి 2024 వరకు జగన్ ప్రభుత్వం ఒక్క విద్యుత్ పై రు1.29 కోట్లు భారం మోపారాన్నారు. అస్తవ్యస్త విధానాల, కమిషన్ ల కక్కుర్తి తో ఛార్జీలు పెంచినట్లు వివరించారు. ఇదంతా జగన్ వైఫల్యమే అన్నారు. ఐదేళ్ల పాటు రాష్ట్రం లో రోడ్ లు దారుణం గా మారాయని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం రోడ్ మరమ్మత్తులకు రు 800 కోట్లు మంజూరు చేసిందన్నారు. మండపేట నియోజక వర్గం లో రు 4.50 కోట్లు తో మరమ్మతులు చేపట్టినట్లు వెల్లడించారు. అయిదేళ్ళ రోడ్ లు గాలికి వదిలేశారని దుయ్యబాట్టరు. బెల్ట్ షాపులు, లిక్కర్ లో వాటాలు, ఇసుక అన్ని చెయ్యించింది తోట త్రిమూర్తులు కదా అంటూ ప్రశ్నించారు. ఆయన్ని అద్దం లో చూసుకొని తనపై ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తోట త్రిమూర్తులు దోపిడీ రౌడీయిజం భరించలేక తన్ని తరిమేసారని విమర్శించారు.తన ఉనికి కాపాడుకోవడం కోసం జగన్ వైపల్య పై ఆందోళనలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీ లన్ని నెరవేరుస్తామని తెలిపారు. రాష్ట్ర ఖజానా ను అప్పుల అనకొండ గా గత ప్రభుత్వం మార్చిందని అయినప్పటి ఇచ్చిన హామీలు ఖచ్చితం గా తమ ప్రభుత్వం నెరవేరుస్తు తుందని కొద్దిగా ఆలస్యం అవుతుంది తప్ప అన్ని హామీలు అమలు చేస్తామని స్పష్టం చేశారు.

# పార్టీ బలోపేతని కృషి చేస్తా : బులిరెడ్డి

## అనపర్తి మండల బిజెపి అధ్యక్షులుగా కర్రి బుల్లిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక: ఎమ్మెల్యే నల్లమిల్లి అభినందన



అనపర్తి రాయల్ జర్నలిజం: అనపర్తి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్ష, ప్రతినిధి ఎన్నికలను అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,రిటర్నింగ్ అధికారి నర్సిపల్లిహారికఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. అనపర్తి మండల బిజెపి సంస్థగత ఎన్నికలలో కర్రి బుల్లిరెడ్డి ని అనపర్తి మండల బిజెపి అధ్యక్షులుగా అనపర్తి మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బుల్లిరెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతాను కృషి చేస్తానని, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేసే అభివృద్ధి పనులు ప్రజలందరికీ చేరవేస్తానని అన్నారు. మండల అధ్యక్షునిగా ఎంపిక చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనపర్తి మండల బిజెపి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా కర్రి బుల్లిరెడ్డి ని సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,రిటర్నింగ్ అధికారి నర్సిపల్లి హారిక, అనపర్తి మండలం బిజెపి నాయకులు.ఈ కార్యక్రమంలో అనపర్తి మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దళిత ఎంపీడీవో జవహర్ బాబు పై దాడి ని ఖండించిన ప్రజా ప్రతినిధులుదళిత నాయకులు



రామసముద్రం. డిసెంబర్ 28 రాయల్ జర్నలిజం:రామసముద్రం మండలం లో జరిగిన విలేఖరుల సమావేశం లో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి మరియు మాజీ జెడ్పిటిసి శివశంకర్ మాట్లడుతు గాలివీడు లో ఎంపీడీవో జవహర్ బాబు పై వైసిపి నాయకులు దాడి చేయ్యడం సిగ్గు చేటని తెలియజేసినారు. దాడి చేసిన వారిని వదిలిపెట్టొద్దని ఇలాంటివి మరల పునరత్వం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి చిన్నూస్వామి,స్థానికం రాజేష్, పిసి సెల్ వెంకటరమణ, మండల మాల మహానాడు అధ్యక్షులు క్రిష్ణప్ప, ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలజీ,నాగరాజ, మురగన్, హేమంత్ కుమార్ తదితరులు పాల్గోన్నారు.

# జనార్ధన స్వామి ఆలయంలో పోటెత్తిన భక్తులు



మండపేటరాయల్ జర్నలిజం:మండపేట లో ప్రసిద్ధి చెందిన శ్రీ అగస్తేశ్వర జనార్ధన స్వామి దేవాలయం రథం ఆలయం లో భక్తులు పోటెత్తారు.ధనుర్మాసం సందర్భంగా నవ జనార్ధన ఆలయాలను భక్తులు సందర్శిస్తున్నారు. తూర్పుగోదావరి, డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో ఉన్న తొమ్మిది జనార్ధన స్వామివారిలను భక్తులు ఒకేరోజు దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ధవళేశ్వరం,మడికి,ఆలమూరు,మండపేట,మాచర,కోరుమిల్లి ,జొన్నాడ,కపిలేశ్వరపురం,కోటిపల్లిలో ఉన్న జనార్ధన స్వామివార్లను భక్తులు నిత్యం దర్శించుకుంటున్నారు. ఈ సందర్భంగా మండపేట జనార్ధన స్వామి ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. ప్రత్యేక బస్సులో ఈ యాత్రలు చేపట్టారు. దీంతో రథం ఆలయం లో సందడి కనిపించింది. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు.

# సైన్స్ ఫెయిర్



సీతానగరం రాయల్ జర్నలిజం: మండలంలోని వెదుళ్లపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మండలం స్థాయి సైన్స్ ఫెయిర్ జరిగింది. ఏడు ఉన్నత పాఠశాల ల నుండి వ్యక్తిగత, గ్రూప్, టీచర్ కేటగిరీ లలో జరిగిన పోటీలు లో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కు అతిధులు గా బొబ్బిలంక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోలా సత్యనారాయణ, మిర్తిపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు త్రినాద్ రావు పాల్గొని, తగిన సూచనలు అందించారు. వ్యాఖ్యతగా కె. సతీష్ బాబు వ్యవహరించగా మోహన్ రావు, ఝాన్సీ, సతీష్ జడ్జి లుగా వ్యవహారించారు. ఈ పోటీలలో టీచర్ కేటగిరీ లో జి. శేఖర్ (రఘుదేవపురం ), వ్యక్తిగత విభాగంలో గీతా సాయి ప్రభు (రఘుదేవపురం ), గ్రూప్ స్టూడెంట్స్ విభాగంలో ప్రసాద్, మూర్తి (బొబ్బిలంక ) లు గెలుపొందారు. ఈ కార్యక్రమం లో జీవీ వి. సత్యనారాయణ, ఆదేపల్లి సత్యనారాయణ, మోహన్, పోసియ్య, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ యువతకు ఉచిత శిక్షణ



మండపేటరాయల్ జర్నలిజం: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సొసైటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ నిర్వహణలో పారిశ్రామిక రంగంలో ఉపాధి, స్వయం ఉపాధికి ఇస్తున్న ఉచిత శిక్షణకు రాష్ట్రంలోని మైనార్టీలకు చెందిన యువత దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ కార్యదర్శి సల్మాన్ హుస్సేన్ కోరారు. సంఘటిత రంగంలో ఉపాధి అవకాశాలను అందించడానికి అవసరమైన సహాయాన్ని అందిస్తుందన్నారు. తద్వారా పారిశ్రామికవేత్తలు,స్వయం ఉపాధిని సృష్టించడానికి పరిశ్రమ ఆధారిత నైపుణ్యాలతో యువతకు సాధికారత కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. ఇందులో భాగంగా సీడప్ నిరుద్యోగ యువత కోసం వివిధ నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. నైపుణ్యం కలిగిన యువతను అవసరమైన పరిశ్రమల యజమానులతో అనుసంధానిస్తారన్నారు. పరిశ్రమల అవసరాలకు సరిపోలని నైపుణ్యాలు ఉన్నవారికి, నాణ్యమైన రెసిడెన్షియల్ శిక్షణలను ఉచితంగా సీడప్ అందించి స్కిల్ గ్యాప్‌ని భర్తీ చేస్తుందని తెలిపారు. ఉచిత శిక్షణలో రవాణా, కెరీర్ కౌన్సెలింగ్, యూనిఫాం, వసతి, ఆహారం, స్టడీ మెటీరియల్, ఉద్యోగ శిక్షణ ఇస్తారన్నారు. ఎన్ ఎస్ డి సి ద్వారా సర్టిఫికేషన్, ఉద్యోగ నియామకాలు, పోస్ట్ జాబ్ ప్లేస్ మెంట్ కు మద్దతు కూడా ఉంటుందన్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాల్లో ఉన్న మైనార్టీల సంక్షేమ మైనారిటీల ఫైనాన్స్ కార్యాలయాలలో మైనార్టీ యువత ఉచిత శిక్షణ పొందుటకు తమ దరఖాస్తు ఫారాలను అందించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సల్మాన్ హుస్సేన్ కోరారు.

# సంక్రాంతి నాటికి గుంతలు లేని నగరంగా తీర్చిదిద్దుతాం

## స్టాండింగ్ కమిటీ సభ్యులకు పత్రాలను అందజేసిన మేయర్ నూర్జహాన్ పెదబాబు




ఏలూరు సిటి,(రాయల్ జర్నలిజం:నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా నూతనంగా ఎన్నికైన 5 గురు సభ్యులకు శనివారం ఉదయం మేయర్ నూర్జహాన్ పెదబాబు పత్రాలను అందజేశారు. శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆశీస్సులతో నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా 42 వ డివిజన్ కార్పొరేటర్ అర్జీ సత్యవతి నాగేశ్వరరావు, 29వ డివిజన్ కార్పొరేటర్ ఉచ్చుల సుజాత సన్నీ, 25వ డివిజన్ కార్పొరేటర్ గునుపూడి శ్రీనివాసరావు,14వ డివిజన్ కార్పొరేటర్ దారపు అనుషాతేజ, 9వ డివిజన్ కార్పొరేటర్ సబ్బన శ్రీనివాస రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు.ఎన్నికైన వారికి మేయర్ చాంబర్లో పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాసనసభ్యులు బడేటి చంటి వారి సూచనలు, సలహాలు తీసుకొని నూతన స్టాండింగ్ కమిటీ సభ్యులతో కలిసి పాలకవర్గానికి మంచి పేరు తీసుకొచ్చే విధంగా నగర అభివృద్ధికి కృషి చేస్తామని మేయర్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. నగర్ కమిషనర్ ఏ.భాను ప్రతాప్, మాట్లాడుతూ సంక్రాంతి నాటికి గుంతలు లేని ఏలూరు నగరంగా తీర్చిదిద్దుతామన్నా రు. మాజీడిప్యూటీ మేయర్,కో-ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం మాట్లాడుతూ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణ తెలుగుదేశం పార్టీలో ఉన్న కార్పొరేటర్లకు ఈ సంవత్సరం ఐదుగురు సభ్యులకు అవకాశం ఇచ్చారని,సెకండ్ టర్మ్ లో మరో ఐదుగురు సభ్యులకు అవకాశం ఇచ్చి అందరికీ న్యాయం చేస్తారన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన స్టాండింగ్ కమిటీ సభ్యులు మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబును శాలువా కప్పి, బొకే ఇచ్చి సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పాము శామ్యూల్,తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యదర్శి రెడ్డి నాగరాజు, మల్లెపురము తదితరులు పాల్గొన్నారు.

# కొత్త వైసీపీ వార్డ్ ఇంచార్జ్‌ల నియామకం



రాజమహేంద్రవరంరాయల్ జర్నలిజం: స్థానిక 8,29వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలుగా చల్లా వెంకట సత్య పద్మజ, సేపేని మునీశ్వర్ రావు నియమితులయ్యారు. ఈ మేరకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ పార్లమెంట్ సభ్యులు, అధ్యక్షులు మార్గాని భరత్ రామ్ ఆదేశాల మేరకు శనివారం పార్టీ సిటీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

రాయల్ జర్నలిజం
ద్వభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# జనవరి 3న 3,857 గృహ ప్రవేశాలు

## జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్



విజయనగరం,(రాయల్ జర్నలిజం రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 3న లక్ష గృహ ప్రవేశాలను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా జిల్లాలో 3,857 గృహప్రవేశాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ వెల్లడించారు. ఈ మేరకు జిల్లాకు ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందన్నారు. గృహప్రవేశాలకు పూర్తయిన ఇళ్లకు సంబంధించి చిన్నచిన్న పనులు ఏవైనా మిగిలి వుంటే వెంటనే వాటిని పూర్తిచేసి అన్ని వసతులతో ప్రవేశాలకు సిద్ధంచేయాలని గృహనిర్మాణ సంస్థ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని గృహనిర్మాణ శాఖ ఏ.ఇ., డి.ఇ.లతో కలెక్టర్ శనివారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ప్రారంభించే ఇళ్లన్నింటినీ ఏ.ఇ., డి.ఇ.లు తనిఖీ చేయాలన్నారు. గ్రామాల వారీగా ప్రారంభించే ఇళ్ల జాబితాను ఆయా ప్రాంత ప్రజాప్రతినిధులకు అందజేయాలని గృహనిర్మాణ సంస్థ అధికారులకు సూచించారు. సమావేశంలో గృహనిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరక్టర్ కూర్మినాయుడు, ఇ.ఇ. శ్రీనివాస్, డి.ఇ. మురళి పాల్గొన్నారు.

# పోలీస్ ఆఫీసర్స్ డైరీని ఆవిష్కరించిన ఎస్పి దామోదర్



ఒంగోలు,(రాయల్ జర్నలిజంఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ ఆవిష్కరించిన రాష్ట్ర పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ-2025 ను శనివారం జిల్లా పోలీస్ జిల్లా



కార్యాలయంలో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ దామోదర్ పోలీసు అధికారులు సిబ్బంది తమ విధులను క్రమశిక్షణతో సమర్థవంతంగా నిర్వర్తించి, శాంతిభద్రతలను కాపాడుతూ.. ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిఎస్పీలు ఆర్.శ్రీనివాసరావు, లక్ష్మి నారాయణ, నాగరాజు, మహేశ్వరరావు, అసోసియేషన్ సభ్యులు ఐటీ కోర్ సీఐ సూర్యనారాయణ, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, తిరుపతి స్వామి, బాషా మరియు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ భరత్ ను కలిసిన 29 వ వార్డ్ ఇంచార్జ్ మునీశ్వర



రాజమండ్రి,(రాయల్ జర్నలిజంవైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన వార్డ్ ఇంచార్జ్ సేపేని మునీశ్వర్రావు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ భరత్ ను వారి మిత్ర బృందంతో కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి సిటీ యూత్ ప్రెసిడెంట్ పీత రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి దిశగా నిడదవోలు



నిడదవోలు,(రాయల్ జర్నలిజంనిడదవోలు పట్టణ రూపురేఖలు సమూలంగా మార్చి ప్రత్యేక పట్టణంగా తీర్చిదిద్దేందుకు శాయశక్తులా కృషి చేస్తామన్నారు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్. శనివారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిలర్ల సాధారణ సమావేశం నిడదవోలు మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రమంత్రి కందుల దుర్గేష్ ఎక్స్ అఫిషియో హెూదాలో హాజరయ్యారు. కౌన్సిలర్స్ సమావేశంలో ప్రవేశపెట్టిన వివిధ అంశాలపై చర్చించి కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలియజేశారు. కౌన్సిల్ సమావేశం అనంతరం రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. నిడదవోలు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు తాను అన్ని విధాలా కృషి చేస్తున్నానని, దీనిలో భాగంగానే అఖండ గోదావరి ప్రాజెక్ట్, టెంపుల్ టూరిజం, గోదావరి పుష్కరాల నిధులు, ఎన్ఆర్ఈజిఎస్ నిధుల నుండి నిడదవోలు నియోజక వర్గాన్ని మునిపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ నిధులను సక్రమంగా వినియోగిస్తూ నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు, నిడదవోలు పురపాలక సంఘ కార్యవర్గం కృషి చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ సహాయ సహకారాలు అందించి నిడదవోలును మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**నిడదవోలుకు నిధుల జాతర :మంత్రి దుర్గేష్**

నిడదవోలు పట్టణం అభివృద్ధి కోసం ఇప్పటికే రూ.90 లక్షల నిధులు తీసుకురావడం జరిగిందని మంత్రి దుర్గేష్ అన్నారు. అంతేగాక రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా పట్టణ అభివృద్ధి కోసం దాదాపు రూ. కోటి నిధులు తీసుకొస్తున్నామన్నారు. ఇవేగాక కేంద్ర ప్రభుత్వ పథకమైన సాస్కి ద్వారా రూ. 98 కోట్లతో అఖండ గోదావరి ప్రాజెక్టును చేపడుతున్నామన్నారు. ఆ ప్రాజెక్టులో నిడదవోలును అంతర్భాగం చేసి నిడదవోలు పర్యాటక అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రధానంగా నిడదవోలు లోని గోదావరి కాలువలో బోటింగ్, రెస్టారెంట్ల ఏర్పాటు, కోట సత్తెమ్మ ఆలయం అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర మంత్రిగా, నిడదవోలు శాసనసభ్యుడిగా పట్టణం అభివృద్ధి కోసం అందరితో చర్చించి నిధులు రాబడుతున్నానన్నారు. కేంద్ర ప్రభుత్వానికి తొలుత ప్రతిపాదించిన డిపిఆర్ స్థానంలో మరో డిపిఆర్ పంపించి అందులో నిడదవోలును అంతర్భాగం చేసేందుకు కృషి చేశానన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ద్వారా అఖండ గోదావరి, గండికోట అభివృద్ధికి రూ.177 కోట్లు మంజూరైన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.

**క్రీడా వికాస్ ద్వారా నిడదవోలు మున్సిపల్ ఇండోర్ స్టేడియం అభివృద్ధి: మంత్రి దుర్గేష్**

క్రీడా వికాస్ పథకం ద్వారా నిడదవోలు మున్సిపల్ ఇండోర్ స్టేడియం చేపడతామని మంత్రి వెల్లడించారు. తొలుత 27 లక్షలతో చేపట్టిన స్టేడియాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు మరో రూ. 3 కోట్లు అవసరమన్నారు. ఈ క్రమంలో సంబంధిత నిధులు కేటాయించాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపించానని మంత్రి తెలిపారు.

**నిడదవోలు పట్టణానికి గోదావరి జలాలు: మంత్రి దుర్గేష్**

నిడదవోలు పట్టణ ప్రజలకు తాగునీరు అందించేందుకు గోదావరి జలాలను తీసుకొస్తామని మంత్రి అన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు తాగునీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అమృత్ పథకం ద్వారా మంచినీరు సరఫరాకు కృషి చేస్తామన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జల్ జీవన్ మిషన్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు.

**సంక్రాంతి నాటికి రోడ్లపై గుంతలు పూడ్చి వేస్తాం: మంత్రి దుర్గేష్** నిడదవోలు నియోజకవర్గంలో సంక్రాంతి నాటికి గుంతలు పూడ్చివేత కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. త్వరలోనే కొత్త రోడ్ల ఏర్పాటు అంశం ఆలోచిస్తామన్నారు. రోడ్లపై గుంతలు పూడ్చి వేసేందుకు సాధారణ నిధుల నుండి రూ. 45 లక్షలు మంజూరైనట్లు మంత్రి తెలిపారు. నిడదవోలు నియోజకవర్గాన్ని సర్వతోముఖాభివృద్ధి చేసేందుకు అటు కేంద్ర సహకారంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఇతర మంత్రుల సహకారం తీసుకుంటున్నానని, పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధులు సేకరించేందుకు కృషి చేస్తున్నానని మంత్రి పేర్కొన్నారు. దశలవారీగా అభివృద్ధి చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి దుర్గేష్ సూచించారు.

# అత్యాధునిక సౌకర్యాలతో ఆసుపత్రి నిర్మాణం: మంత్రి గుమ్మడి సంధ్యారాణి

పార్వతీపురం,(రాయల్ జర్నలిజం అత్యాధునిక సౌకర్యాలతో వంద పడకల ఆసుపత్రి పునఃనిర్మాణ పనులు జరగాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు గుమ్మిడి సంధ్యారాణి గుత్తేదారులను ఆదేశించారు. శనివారం సాలూరు పట్టణంలో ఉన్న ఏరియా ఆసుపత్రిని కొత్తగా వంద పడకల ఆసుపత్రిగా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఆసుపత్రి నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ.. 2025 మార్చి నాటికి ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని తెలిపారు. సమష్టి కృషితో ఆసుపత్రిని అభివృద్ధిపదంలో ముందుకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకుందామని ఆమె అన్నారు. ప్రస్తుతం ఉన్న ముప్పై పడకల ఆసుపత్రిలో కేవలం పద్దెనిమిది పథకాలు మాత్రమే పని చేస్తున్నాయని అన్నారు. వర్షాకాలంలో రోగులకు ఇబ్బందులు కలుగుతున్నాయని, ఒకే మంచంపై ఇద్దరు, ముగ్గురు రోగులు పడుకోవడం వల్ల ఇబ్బందులకు పడవలసి వస్తోందని పేర్కొన్నారు. సరైన సమయంలో కరెంట్ పోవడం, ఆసుపత్రికి జనరేటర్ లేకపోవడం, త్రాగు నీటి సరఫరా లేకపోవడం లాంటి సమస్యలను పరిష్కారమే వంద పడకల ఆసుపత్రి నిర్మాణమని మంత్రి అన్నారు. 2019 లో శంకుస్థాపన చేసిన ఆసుపత్రి నిర్మాణ పనులను గత ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం వల్ల నత్తనడకన సాగాయని అన్నారు. ఆసుపత్రి ఆవరణలో సెక్యూరిటీ గదిని ఏర్పాటు చేసి, ఎవరు ఎప్పుడు వస్తున్నారో, ఎప్పుడు వెళ్తున్నారో నమోదు చేయాలని సూచించారు. పేషంట్లు డాక్టర్లతో దురుసుగా ప్రవర్తించకూడదని కోరారు. డాక్టర్లు కూడా రోగుల పట్ల అభిమానంతో మెలగాలని, మంచి మాటలే రోగిలో




ధైర్యాన్ని నింపుతుందని తెలిపారు. ఆసుపత్రి మొత్తం సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తామని అన్నారు. 2019లో టీడీపీ ప్రభుత్వం హయాంలోనే వంద పడకల ఆసుపత్రి శంకుస్థాపన చేసామని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం హయాంలో వంద పడకల ఆసుపత్రి ప్రారంభిస్తామని మంత్రి అన్నారు. ఆసుపత్రిలో ఎవరెవరు డాక్టర్ లు వున్నారో వారి పేరుతో బోర్డులు ఏర్పాటు చేయాలని, వార్డు పేరు, సిబ్బంది వున్నారో, లేదో తెలిపే సూచికలను ఏర్పాటు చేయాలని సూచించారు. రోగులకు ఇబ్బంది లేకుండా వార్డులపై సంబంధించిన ప్రదర్శన బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆసుపత్రిలో ఎటువంటి అసౌకర్యాలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. పనులన్నీ మూడు నెలల్లోగా పూర్తి చేసి, ఆసుపత్రిని అందుబాటులోకి వచ్చేలా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి కాంపౌండ్ మొత్తం ఎత్తుపల్లాలు లేకుండా రహదారి నిర్మాణం చేపట్టాని, రోగులకు, స్ట్రెచ్చర్ కు ఇబ్బందులు కలగకూడదని తెలిపారు. మంచి నీటి ట్యాంకర్ మంజూరు చేయడం జరిగిందని, గర్భిణీలకు, బాలింతల కొరకు వేడి నీటి సౌకర్యం ఏర్పాటుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు. ఆసుపత్రిలో ప్రతీ గదిలోని లైట్లు, ఫ్యాన్లు కచ్చితంగా ఉండాలని, పాడైపోయిన స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రికి ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసి, నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఆసుపత్రి ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండాలని, డాక్టర్లు ఆసుపత్రిలో ఉండే సమయం, వెళ్లే సమయం రోగులకు తెలిసేలా బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. రోగులకు అవసరమైన సమాచారాన్ని అందించడానికి సీనియర్ సిబ్బందిలో ఒకరిని రిసెప్షన్ గా ఉంచాలని ఆమె తెలిపారు. ఆసుపత్రిలో ఉండే మందుల పేర్లను ప్రతీ గదిలో బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఇక్కడ వైద్యం సాధ్యం కాని రోగులను మాత్రమే వేరే ఆసుపత్రులకు రిఫర్ చేయాలని, సాధ్యమైనంత వరకు ఇక్కడే వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. మందులను బయట కొనుక్కోమని ఎవరిని బలవంతపెట్టినా చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు దుస్తులు మార్చుకోవడానికి ఒక గదిని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్ పర్సన్ హెూదాలో మహిళా శిశు సంక్షేమ శాఖామాత్యులు గుమ్మడి సంధ్యారాణి, వైకుంఠపు హర్షవర్ధన్, కారేపు చంద్రరావు, కాళ్ల శ్రీను లను ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులుగా నియమించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డియం, హెచ్ ఓ డా:కె.వి.ఎస్ పద్మావతి, సాలూరు ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా: ఎ.కె. రత్న కుమారి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాలూరులో వంద పడకల ఆసుపత్రి నా కల

## మంత్రి గుమ్మడి సంధ్యారాణి



పార్వతీపురం,(రాయల్ జర్నలిజం సాలూరులో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు నా కల అని, పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవడం జరిగిందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. శనివారం సాలూరు పట్టణంలో శరవేగంతో జరుగుతున్న వంద పడకల ఆసుపత్రి నిర్మాణన్ని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. 2019లో ఎమ్మెల్సీగా, టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి మంజూరు చేసిందన్నారు. 2019లో శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. గిరిజన, పేద ప్రజల చిరకాల కల వంద పడకల ఆసుపత్రి నిర్మాణమని తెలిపారు. ఎక్కువ పంచాయితీలు ఉన్న సాలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఆపద వస్తే సాలూరులో ముప్పై పడకల ఆసుపత్రి మాత్రమే ఉందని, అత్యవసర పరిస్థితులలో విజయనగరం, విశాఖపట్నం పెద్ద ఆసుపత్రులకు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. మార్గమధ్యలో పేషెంట్లు మరణించారనే వార్త తెలిసినప్పుడు చాలా బాధగా ఉంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. ముఖ్య మంత్రి స్పందిస్తూ తక్షణమే నాలుగు కోట్ల రూపాయల నిధులు ఆసుపత్రి నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందన్నారు. వంద పడకల ఆసుపత్రి పనులను శరవేగంతో పునఃప్రారంభించడం జరిగిందని వివరించారు. రాబోయే మూడు నెలల్లో వంద పడకల ఆసుపత్రి పనులు పూర్తి చేసి సాలూరు ప్రజలకు అంకితమిస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా ముఖ్యమంత్రి పేద ప్రజలకు నాణ్యమైన విద్యా, వైద్యం సకాలంలో అందాలని నిరంతరం కృషి చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి సమైక్యంగా ఆసుపత్రి నిర్మాణంలో పాలుపంచుకోవాలని మంత్రి కోరారు. నిండు ప్రాణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. గర్భిణీ స్త్రీల కోసం బర్త్ వెయిటింగ్ హాల్ ను ఏర్పాటు చేసి, డెలివరీ అయ్యే వరకు ఆసుపత్రిలోనే ఉంచి, పౌష్టిక ఆహారం అందించి, డెలివరీ అయిన తరువాత అంబులెన్సులో ఇంటికి పంపించడం జరుగుతుందని తెలిపారు. పేదలకు వైద్యంపై భరోసా కల్పించాలని సూచించారు. అతి త్వరలోనే నాణ్యమైన, పూర్తి స్థాయిలో వైద్యానికి అవసరమైన పరికరాలతో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేస్తామని, ఆసుపత్రికి విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా సోలార్ పేనల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని మంత్రి వివరించారు. అంతకముందు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. రూ.10.80 లక్షలతో నిర్మించిన గర్భిణీ స్త్రీల బర్త్ వెయిటింగ్ హాల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం డిప్యూటీ డి. ఎమ్. హెచ్. ఓ డా.కె.వి.ఎస్ పద్మావతి, సాలూరు ప్రాంతీయ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా. ఎ.కె.రత్న కుమారి పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్ర సాధన దిశగా అడుగులు వేద్దాం

- నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలి
- ఉపాధి కల్పించి ప్రజల ఆదాయాన్ని పెంచాలి
- నైపుణ్య శిక్షణకు పెద్దపీట వేయాలి
- 20 సూత్రాల కార్యక్రమం ఛైర్మెన్ లంకా దినకర్
- ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష




**విజయనగరం,**రాయల్ జర్నలిజంప్రభుత్వ పథకాలను సక్రమంగా వినియోగించుకొని స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన దిశగా అడుగులు వేయాలని 20 సూత్రాల కార్యక్రమం ఛైర్మన్ లంక దినకర్ పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలపాలని కోరారు. జిల్లా పర్యటనకు వచ్చేసిన ఆయన, శనివారం కలెక్టరేట్లో వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నెరవేరుతుందని, ఆ దిశగా ప్రభుత్వ శాఖలు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఉపాధిహామీ పథకం అమల్లో భాగంగా మరింత ఎక్కువ మందికి వంద రోజుల పనిదినాలను కల్పించాలని, అలాగే సగటు వేతనాన్ని రూ.300కు పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. గత ఐదేళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా సుమారు రూ.1000 కోట్లు మెటీరియల్ కాంపోనెంట్ నిధులు మురిగిపోయాయని చెప్పారు. ఈ పరిస్థితి పునరావృతం కాకుండా అందుబాటులో ఉన్న నిధులన్నీ పూర్తిగా వినియోగించుకొని అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. వచ్చే ఏడాది నుంచి ఏప్రెల్ నెల నుంచే మెటీరియల్ కాంపోనెంట్ నిధుల వినియోగాన్ని ప్రారంభించాలని సూచించారు.



భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణాన్ని నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని, దాని అవసరాలకు తగ్గట్టుగా స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు సిద్దం చేయాలని ఛైర్మన్ సూచించారు. అలాగే విమానాశ్రయం ద్వారా ఎగుమతులకు ఉన్న అవకాశాలపై ఇప్పటినుంచే దృష్టి పెట్టాలని చెప్పారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ సురక్షిత త్రాగునీరు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలోని గత ప్రభుత్వం ఈ లక్ష్యాన్ని పట్టించుకోకుండా నిధులను దుర్వినియోగం చేసిందని చెప్పారు. గత ప్రభుత్వ వైఖరి వల్ల ఈ పథకం వ్యయం రూ.70 వేల కోట్లకు చేరిందన్నారు. అమృత్ పథకం ద్వారా పట్టణంలోని ప్రతీ ఇంటికీ కొళాయిల ద్వారా త్రాగునీరు అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే, తాటిపూడి నీటిని పూర్తిగా జిల్లాలోనే వినియోగించుకొనే అవకాశం లభిస్తుందన్నారు. పిఎం జన్ మన్, సడక్ యోజన నిధులను సక్రమంగా సకాలంలో వినియోగించుకొని గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు రహదారి సౌకర్యాన్ని కల్పించాలని చెప్పారు. లక్షపతి దీది కార్యక్రమంలో భాగంగా వీలైనంత ఎక్కువమంది డ్వాక్రా మహిళలను లక్షాదికారులను చేయాలని అన్నారు. శిక్షణ ఇవ్వడం ద్వారా ఉపాది అవకాశాలను విస్తృతం చేయాలని, పిఎం స్వానిధి లాంటి చిన్నచిన్న పథకాల ద్వారా వీలైనంత ఎక్కువమంది జీవన ప్రమాణాలను, ఆదాయాన్ని పెంచాలని సూచించారు.డ్రోన్ లకు భవిష్యత్తులో మంచి డిమాండ్ ఉంటుందని, వీటి విస్తరణపై దృష్టి సారించాలని సూచించారు. గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకం క్రింద పేద ప్రజలకు బియ్యం పంపిణీ చేయడం జరుగుతోందని, అయితే తెల్లకార్డుల జారీలో పలు సంస్కరణలను చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. విద్యుత్ బిల్లులను తగ్గించేందుకు, సంప్రదాయ ఇంధన వనరులను ఆదా చేసేందుకు ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం ఒక వరమని అన్నారు. దీనిపై విస్తృత స్థాయిలో ప్రచారం చేయడం ద్వారా, వీలైనంత ఎక్కువమంది వినియోగించకొనేలా చూడాలని కోరారు. పిఎంఏవై పథకం క్రింద ఇళ్లు మంజూరు చేసినప్పటికీ, కాలనీల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులను కల్పించినప్పుడే అవి వినియోగంలోకి వస్తాయని స్పష్టం చేశారు. ఆదిశగా అధికారులు పూర్తిస్థాయిలో ప్రణాళికలను రూపొందించాలని చెప్పారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయడంతోపాటుగా, యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చే కార్యక్రమాలపై దృష్టి సారించాలని

డ్వామా, పంచాయితీరాజ్ పనులు, అమృత సరోవర్, జలజీవన్ మిషన్, పిఎం జన్ మన్, పిఎం సూర్యఘర్, పిఎం కుసుమ్, లక్‌పతి దీది, డ్రోన్స్, గరీబ్ కల్యాణ్ అన్న యోజన, పిఎంఏవై, అమృత్ 2.0, సడక్ యోజన, నేషనల్ గోకుల్ మిషన్, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ది నిధులు, గిరిజన సంక్షేమం, కేంద్రీయ గిరిజన యూనివర్సిటీ, భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం తదితర అంశాలపై సమీక్షించారు.ముందుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ, జిల్లాకు సంబంధించిన అంశాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. వివిధ కార్యక్రమాల అమలు, తీసుకున్న చర్యలు, , లక్ష్య సాధన, భవిష్యత్ కార్యక్రమాలను అంకెలతోపాటు తెలియజేశారు. ఉపాధిహామీ కాంపోనెంట్ నిధులను మార్చిలోపు శతశాతం వినియోగించుకొనేందుకు కృషి చేస్తామన్నారు. రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నామని చెప్పారు. జిల్లాలోని ఎస్‌సి, ఎస్‌టి కుటుంబాలు సుమారు 51వేల మంది ఉన్నారని, వీరందరి ఇళ్లకు పిఎం సూర్యఘర్ పథకం క్రింద సోలార్ విద్యుత్ అందించేందుకు ప్రణాళికను రూపొందించామని చెప్పారు. పథకాల ప్రగతిని ఆయా శాఖాధిపతులు వివరించారు.ఈ సందర్భంగా ఛైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ, భారత దేశాన్ని విశ్వగురువుగా రూపొందించేందుకు, అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రధానమంత్రి మోది కృషి చేస్తున్నారని చెప్పారు. దీనిలో భాగస్వామ్యమై మన వంతు పాత్రను పోషించేందుకే ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ 2047ను ప్రకటించారని చెప్పారు. విజయనగరం లాంటి వెనుకబడిన జిల్లాలు అభివృద్ధిలో భాగస్వామ్యమైనప్పుడే, ఆ లక్ష్యం



సూచించారు. ప్రజల తలసరి ఆదాయాన్ని పెంచాలని, వారి జీవన ప్రమాణాన్ని మెరుగు పరచాలని ఛైర్మన్ దినకర్ కోరారు. సమీక్షా సమావేశంలో ఎంఎల్‌ఏలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, లోకం నాగ మాధవి, ఎంఎల్‌సి ఇందుకూరి రఘురాజు, రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార సంస్థ ఛైర్ పర్సన్ కావలి గ్రీష్మ, మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు, తూర్పుకాపు ఛైర్‌పర్సన్ పాలవలస యశశ్వని, ఆర్‌టిసి ప్రాంతీయ ఛైర్మన్ దొన్ను దొర మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి పి.బాలాజీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దక్షిణ భారతదేశంలో భామిని బ్లాక్ టాప్

**పార్వతీపురం**రాయల్ జర్నలిజంనీతి ఆయోగ్ డెల్టా ర్యాంకింగ్స్‌లో పార్వతీపురం మన్యం జిల్లా భామిని ఆశావహ (ఆస్పిరేషనల్) బ్లాక్ దక్షిణ భారతదేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. భామిని ఆస్పిరేషనల్ బ్లాక్ సూచికలలో మంచి ర్యాంకింగ్‌ను సాధించింది. ఆంధ్రప్రదేశ్‌లోని 15 బ్లాక్‌లు, జోన్ - 3 క్రింద ఉన్న దక్షిణ భారతదేశంలోని (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక) రాష్ట్రాల్లోని దాదాపు వంద బ్లాకులలో అగ్రస్థానంలో నిలిచింది. నీతి ఆయోగ్ ప్రతి త్రైమాసికంలో సూచికల సాధనను విశ్లేషిస్తుంది. అత్యుత్తమ ఫలితాలు సాధించిన బ్లాకులను ప్రకటిస్తుంది. ఈ త్రైమాసికంలో భామిని ఆస్పిరేషనల్ బ్లాక్ ర్యాంకింగ్‌లో అగ్రస్థానంలో ఉంది ప్రోత్సాహకంగా రూ.1.50 కోట్లు పొందింది. విద్య, ఆరోగ్యం మరియు పోషకాహారం, వ్యవసాయం, జీవనోపాధి అభివృద్ధి, మౌలిక సదుపాయాల విభాగాల్లో నీతి ఆయోగ్ సూచికలలో భాగంగా పదో తరగతి పరీక్షలో 93 శాతం ఉత్తీర్ణత సాధించడంలో, వంద శాతం భూ ఆరోగ్య కార్డుల పంపిణీ, 20 గ్రామ



పంచాయతీలను టిబి ముక్త్ భారత్ లో భాగంగా టిబి రహితంగా ప్రకటించడంలో, బతిలి, బాలేరు, భామిని మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భిణీ స్త్రీలను వంద శాతం గుర్తించడం - నమోదు చేయడం , సహజ వ్యవసాయంలో ప్రోత్సాహం, పంట మార్పిడి, వందశాతం సబ్సిడీపై చిరు ధాన్యాలు విత్తనాల పంపిణీ, మొక్కజొన్న విస్తీర్ణం 9 ఎకరాల నుంచి 250 ఎకరాలకు విస్తీర్ణంకు పెంచడం వంటి అంశాలలో మంచి ప్రగతి కనబరిచింది.

ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ 2023 మార్చి నెలలో ప్రారంభమైంది. పార్వతీపురం మన్యం జిల్లా కూడా ఆస్పిరేషనల్ జిల్లాగా ప్రకటించడమే కాకుండా, నీతి ఆయోగ్ సూచికలలో 2023 సంవత్సరంలో అగ్రస్థానంలో నిలిచి రూ.3.50 కోట్ల ప్రోత్సాహకాన్ని పొందింది.జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ఈ ఘనత సాధించిన అధికారులు, సిబ్బందిని అభినందించారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, సూచీలను అనుసరించి ప్రోత్సాహక నిధులకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదే స్ఫూర్తితో బ్లాకు అభివృద్ధిలో ర్యాంకును కొనసాగించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రక్తహీనత నియంత్రణను దృష్టిలో ఉంచుకుని కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని కోరారు.వీడియో కాన్ఫరెన్స్‌లో బ్లాక్ కోఆర్డినేటర్ కె మహేశ్వర్‌రావు, జిల్లా ప్లానింగ్ అధికారి పి వీరరాజు పాల్గొన్నారు.

# మహిళా పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు దోహదపడండి

## అదనపు కమిషనర్ నందన్



**నెల్లూరు** రాయల్ జర్నలిజం వ్యాపార వాణిజ్య రంగాల ద్వారా ఆర్థిక స్వయం ప్రతిపత్తిని సాధించి మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు మెప్మా రిసోర్స్ పర్సన్ (ఆర్.పి) సిబ్బంది దోహదపడాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్ సూచించారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా మహిళలకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలుపై రెండు బృందాలకు శిక్షణ తరగతులను శనివారం కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో నిర్వహించారు. శిక్షణా తరగతుల్లో అదనపు కమిషనర్ నందన్ పాల్గొని సిబ్బందికి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. మెప్మా వంద రోజుల కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు, అన్ని విషయాలను అవగాహన చేసుకుని ప్రగతి సాధించాలన్నారు. మెప్మా ద్వారా మహిళాల జీవన ఉపాధి మెరుగుపరచి మహిళా పారిశ్రామిక వేత్తలుగా మార్చడమే ధ్యేయంగా ఆర్పీలు పనిచేయాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ. రాధమ్మ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో టి.పి.ఆర్.ఓ.బాలకృష్ణ టీ.ఈ. లు అంకయ్య, సుధాకర్, కాంతయ్య, సి.ఎం.ఎం.లు కవిత, జరీనా, సి.ఓ. లు, రిసోర్స్ పర్సన్స్ లు పాల్గొన్నారు.



# ఒకరోజు ముందే పెన్షన్ల పంపిణీ

## సీఎం, డిప్యూటీ సీఎంలకు టిడిపి నేతలు కృతజ్ఞతలు



**దెందులూరు**రాయల్ జర్నలిజం:డిసెంబర్ పెన్షన్ నగదు ఒకరోజు ముందే పంపిణీకి ఆదేశాలు ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు దెందులూరు మండలం టిడిపి అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు టిడిపి దెందులూరు నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు మోతుకూరి నాని బాబు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ పేద బడుగు దళిత గిరిజన బలహీన మైనారిటీ వర్గాల అభ్యున్నతి సంక్షేమ తెలుగుదేశం పార్టీతోనే ముడిపడి ఉందన్నారు. రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఔదార్యం చల్లని మనసు రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం ప్రణాళికలు సిద్ధం చేస్తుంటారు అన్నారు. దెందులూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో పాటు నాలుగు మండలాల్లో టిడిపి ప్రజాప్రతినిధులు నాయకులు గ్రామ సచివాలయ ఉద్యోగులు లబ్ధిదారులకు పెన్షన్ నగదును ఒకరోజు ముందే పంపిణీ చేయడం తెలుగుదేశంపార్టీ పరంగా వ్యక్తిగతంగా తమకు ఎంతో సంతోషంగా ఉందని మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లుబాబు మోతుకూరి నాని బాబు అన్నారు.

# నూరు శాతం అక్షరాస్యతకు కృషి చేయాలి

## పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**పోలవరం,**(రాయల్ జర్నలిజంవయోజన విద్యాశాఖ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న ఉల్లాస్ కార్యక్రమానికి మంచి స్పందన లభించిందన్నారు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.ఏలూరు జిల్లా, పోలవరం మండలంలో నిర్వహించిన మండల స్థాయి



అధికారుల రివ్యూ సమావేశంలో.. ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉల్లాస్ అక్షరాస్యతా కార్యక్రమానికి వాచకాలను టీచర్ వాలంటీర్స్ అందజేశారు. నియోజక వర్గంలో నూరుశాతం అక్షరాస్యత కోసం వాలంటీర్లు బాధ్యత పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జన సేన నేతలు కరాటం సాయిబాబు, గడ్డమనుగు రవికుమార్, ఏలూరు జిల్లా వయోజన విద్య నోడల్ అధికారి కె.వి.వి సత్యనారాయణ, ఆయా శాఖల మండల స్థాయి అధికారులు, ఉల్లాస్ అక్షరాస్యతా కార్యక్రమ వాలంటీర్లు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం దినపత్రిక ROYAL JOURNALISM

# అమ్మ బాబోయ్.. బెంబేలెత్తిస్తున్న బెబ్బులి..!



అమరావతి : అటు అదిలాబాద్ జిల్లాను వణికిస్తున్న పెద్ద పులులు.. ఇటు ములుగు, వరంగల్, మహబూబాబాద్ జిల్లాలను షేక్ చేస్తున్నాయి.. తాజాగా మహబూబాబాద్ జిల్లా అడవుల్లో గాండ్రిస్తున్న పులి పాదముద్రల ఆధారంగా ఆ పులి కదలికలు పసిగట్టిన అటవీశాఖ సిబ్బంది పరిసర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. డప్పు దండోరా వేసి ఊర్లను అలర్ట్ చేశారు. ఆ పులి ఆడ పులి జాడ కోసం గాలిస్తున్నట్లు భావిస్తున్నారు. అది బెంగాల్ టైగర్ అని ఒక నిర్ధారణకు వచ్చారు.ఏటా చలికాలంలో ఇక్కడికి తోడు కోసం వస్తూ అడవుల్లో సంచరిస్తున్నాయి పులులు. తాజాగా మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ అభయరణ్యంలో పులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. పాదముద్రల ఆధారంగా పులి కదలికలు పసిగట్టిన అటవీశాఖ సిబ్బంది ట్రాకింగ్ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఆ పులి కొత్తగూడ మండలంలోని కోనాపురం, ఓటాయి, కామారం, ఇటు నల్లబెల్లి మండలంలోని పరిసర అడవుల్లో సంచరిస్తున్నట్లు గుర్తించారు. పాదముద్రల ఆధారంగా పులి కదలికలను పసిగడుతున్న అటవీశాఖ సిబ్బంది పరిసర గ్రామ ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రజలు ఎవరు సమీప అడవుల్లోకి వెళ్ళవద్దని, రాత్రిపూట ఒంటరిగా సంచరించవద్దని సూచించారు. డప్పు దండరా వేసి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.అయితే ఈ పులి బెంగాల్ టైగర్‌గా భావిస్తోంది అటవీశాఖ సిబ్బంది. ఆడ పులి జాడ కోసం వాసన పసిగడుతూ సంచరిస్తుందని గుర్తించారు. రోజుకు 20 కిలోమీటర్ల మేర సంచరిస్తూ ఆడ పులి ఆచూకీ కోసం ఇటువైపు వచ్చిందని భావిస్తున్నారు. పులి కదలికలను బట్టి ఆడ పులి కూడా ఈ ప్రాంతంలో సంచరిస్తూ ఉండవచ్చని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు ప్రజలను హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు. ఒంటరిగా పొలాలకు వెళ్లవద్దని అధికారులు సూచిస్తున్నారు. గుంపులుగా ఉదయం పది గంటలు దాటిన తర్వాతనే పొలాలకు కానీ, అడవుల్లో కట్టెలకు గాని వెళ్లాలని, సాయంత్రం నాలుగు గంటలకల్లా తిరిగి వచ్చేయాలని సూచించారు.అటవీశాఖ సిబ్బందిని వేటగాళ్ల భయం వెంటాడుతుంది. గతంలో కూడా ఒకసారి ఇదేవిధంగా వచ్చిన పులి వేటగాళ్ల ఉచ్చులకు బలైంది. ఇది కూడా వేటగాళ్ళ ఉచ్చులకు బలికాకుండా అటవీ శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఎవరైనా పులికి హాని తలపెడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. మరోవైపు పొలాల్లో పనిచేస్తున్నవారిపై వెనకనుండి పులి దాడిచేయకుండా.. వారికి మాస్కులు పెడుతున్నారు.

# కాకినాడ పోర్టులోనే పవన్ సీజ్ షిప్-చురుగ్గా అన్ లోడింగ్-రిటర్న్ అప్పుడే..!




అమరావతి : ఏపీలో కాకినాడ పోర్టులో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన, అక్రమ రేషన్ బియ్యంతో వెళ్తున్న స్టెల్లా ఎల్ 1 షిప్ ను సీజ్ చేయాలని ఇచ్చిన ఆదేశాలు, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడం గతంలో చర్చనీయాంశంగా మారాయి. అయితే పవన్ కళ్యాణ్ ఆదేశాల తర్వాత స్టెల్లా ఎల్ 1 షిప్ విషయంలో కేంద్రం ఇచ్చిన ఆదేశాలు ప్రభుత్వానికి షాకిచ్చాయి. దీంతో స్టెల్లా ఎల్ 1 షిప్ విషయంలో తదుపరి ప్రక్రియను అధికారులు ప్రారంభించారు.రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న స్టెల్లా ఎల్ 1 షిప్ ను పవన్ సీజ్ చేయాలని ఆదేశాలు ఇచ్చాక జోక్యం చేసుకున్న కేంద్రం ..దాన్ని వదిలేయాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో షిప్ లో ఉన్న రేషన్ బియ్యంతో పాటు ఇతర బియ్యం కూడా అన్ లోడ్ చేసి షిప్ ను పంపాల్సిన పరిస్థితి వచ్చింది. అయితే వాతావరణం మాత్రం అందుకు సహకరించలేదు. ఈ నేపథ్యంలో కేంద్రం ఆదేశాలు ఇచ్చినా కాకినాడ పోర్టు నుంచి షిప్ మాత్రం ఇప్పటివరకూ కదల్లేదు.స్టెల్లా ఎల్ 1 షిప్ లో 1320 టన్నుల రేషన్ బియ్యం ఉన్నట్లు అధికారులు గతంలోనే గుర్తించారు. ఈ బియ్యాన్ని అన్ లోడ్ చేసే ప్రక్రియ ప్రారంభించారు. ఇది పూర్తవడానికి మూడు, నాలుగు పట్టే అవకాశం ఉంది. దీంతో పాటు అనుమతులు ఉన్న బియ్యాన్ని షిప్ లోకి లోడ్ చేయాల్సి ఉంది. అలాగే మిగతా లాంఛనాలు కూడా పూర్తి చేస్తే కానీ ఈ షిప్ కాకినాడ పోర్టును వదిలివెళ్లేందుకు అవకాశం ఉండదు. దీంతో అధికారులు ఆ మేరకు చర్యలు వేగవంతం చేస్తున్నారు. తాజా అంచనా ప్రకారం స్టెల్లా ఎల్ 1 షిప్ కాకినాడ పోర్టు నుంచి జనవరి 3 లేదా 4 తేదీల్లో బయలుదేరే అవకాశముంది.

# మన్మోహన్ సింగ్ మృతితో కన్నీరుపెడుతున్న పాకిస్థానీలు.. కదిలించే కారణం!

